క్లుప్తంగా

విశ్వకర్మ సంఘ కార్యవర్గం



పరశురాంను సన్మానిస్తున్న సభ్యులు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని విశ్వనాథ్‌పేట్ గాల బ్రహ్మంగారి ఆలయంలో మంగళవారం విశ్వకర్మ సంఘం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన అన్నారపు పరుశురాంను సంఘ సభ్యులు శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం..



సాయన్న

కుంటాల: మండలకేంద్రంలో మంగళవారం కుంటాల మండల శాలి వాహన (కుమ్మర) సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ఆమెడ సాయన్న, గౌరవ అధ్యక్షుడిగా కొత్తపల్లి బుచ్చన్న, ఉపాధ్యక్షుడిగా పెద్దులు, సభ్యులుగా ఆరేపల్లి గణేశ్, రాజారాం గజేందర్ ఎన్నికయ్యారు. అనంతరం వారిని సంఘ సభ్యులు సన్మానించారు.

ప్రవేశపరీక్షలో ప్రతిభ



తనీష్

కుంటాల: రుక్మాపూర్ గురుకులం సైనిక్ స్కూల్‌లో ఆరోతరగతిలో ప్రవేశానికి 23 ఫిబ్రవరి 2025న పరీక్ష నిర్వహించగా ఇటీవల ఫలితాలు విడుదలయ్యాయి. కుంటాల సృజనవిద్యానిలయం విద్యార్థి తనీష్ రాష్ట్రస్థాయిలో 24వ ర్యాంకు సాధించాడు. కుంటాలకు చెందిన మమత– రాజ్‌కుమార్ దంపతుల కుమారుడైన తనీష్‌ను ప్రిన్సిపాల్ గంగన్న, పలువురు అభినందించారు.

యువకుడికి సన్మానం



సన్మానిస్తున్న గ్రామస్తులు

లక్ష్మణచాంద: మండలంలోని నర్సాపూర్‌కు చెందిన బోడ సాకేత్ అనే యువకుడు అగ్నివీర్‌గా ఎంపికవగా మంగళవారం గ్రామస్తులు అతడిని ఘనంగా సన్మానించారు. ఇందులో మాజీ ఎంపీటీసీ గణేశ్, గ్రామస్తులు రాజేశ్వర్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

మరమ్మతులు చేయరూ..



దెబ్బతిన్న కల్వర్టుపై ఏర్పడిన గుంత

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి గ్రామ అంబేడ్కర్ చౌరస్తా ప్రాంతంలో ఉన్న కల్వర్టు పైపులైన్ దెబ్బతింది. దీంతో కల్వర్టుపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. ఆటోలు, బస్సుల డ్రైవర్లు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి ఈ మార్గంలో వచ్చే ద్విచక్ర వాహనదారులు కిందపడుతున్నారు. అధికారులు స్పందించి పగిలిన కల్వర్టు పైపును తొలగించి.. కొత్తది ఏర్పాటు చేయడంతోపాటు గుంత పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకర తీగలు తొలగించాలి



వాహనాలకు తీగలు తగులుతున్నాయని చూపుతున్న వ్యక్తి

సోన్: మండలంలోని మాదాపూర్ గ్రామంలో యోగేశ్వర్ కాలనీలో వాహనాలకు తగిలే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని గ్రామస్తులు, కాలనీవాసులు కోరుతున్నారు. చాలా రోజులుగా సమస్య ఉందని.. సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ట్రాక్టర్లతోపాటు హార్వెస్టర్లకు తీగలు తగులుతున్నాయని.. వెంటనే సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం



సారంగపూర్: యాకర్‌పెల్లిలో బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు



లోకేశ్వరం: రాయపూర్‌కాండ్లీలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తహసీల్దార్ మోతీరాం



లక్ష్మణచాందలో సన్నబియ్యం ప్రారంభిస్తున్న నాయకులు



బాసరలో పంపిణీ చేస్తున్న నాయకులు



కడెం మండలం కన్నాపూర్‌లో బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

కడెం: పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్, ఆర్‌ఐలు శారద, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు సతీశ్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, చంద్రశేఖర్, రమేశ్‌రావు, గంగన్న, సలీం, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి భూమేశ్ తదితరులున్నారు.

మామడ: మండలకేంద్రంలోని రేషన్ దుకాణం–2లో సన్నబియ్యం పంపిణీని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, రేషన్‌డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు మౌలానా, హన్మాగౌడ్, బాపయ్య, డీటీ సంతోష్, ఆర్‌ఐ తేజస్విని, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని అంబకంటి, కుంటాల గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. తహసీల్దార్ కమల్ సింగ్, ఎస్సై అశోక్, మాజీ ఎంపీపీ అరుణ రమణారావు, వెంగళరావు, శేఖర్‌రావు, చిన్నారెడ్డి, సుధాకర్, రమేష్, రేషన్‌డీలర్లు వెంకట్ రావు, జుట్టు చరణ్, గోవర్ధన్‌రావు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని ఏపీనగర్‌లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముధోల్ ఎమ్మెల్యే పి.రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.నారాయణ్‌రావు పటేల్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సన్నబియ్యం పంపిణీ హర్షనీయమని.. అయితే ఇందులో 90శాతం కేంద్రప్రభుత్వ వాటాయేనని పేర్కొన్నారు. పట్టణంలో డ్రెయినేజీల కోసం కేంద్రప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించేలా కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి తేవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సిందే ఆనంద్‌రావు పటేల్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

నిర్మల్: నర్సాపూర్(జి) మండలకేంద్రంలోని రేషన్ దుకాణాల్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. తహసీల్దార్ సోమ శ్రీనివాస్, నిర్మల్ ఏఎంసీ డైరెక్టర్ అజీమ్, కొండ్ర రమేష్, గంగారెడ్డి, సాయన్న, డీలర్ పిట్ల సాయన్న పాల్గొన్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్, బొప్పారం, లోకల్‌వెల్మల్, పాక్‌పట్ల–1, పాక్‌పట్ల–2, కడ్తాల్, గంజాల్, సాకెర గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని తహసీల్దార్ మల్లేశ్‌రెడ్డి ప్రారంభించారు. న్యూబొప్పారంలో పథకాన్ని తహసీల్దార్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికెల గంగన్న, మాజీ సర్పంచ్ మొహీనుద్దీన్, వెంకాయి శ్రీనివాస్‌రెడ్డి, అంబేకర్ ప్రసాద్, డీలర్ హన్మత్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలోని యాకర్‌పెల్లితోపాటు పలు గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సారంగపూర్ ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ ప్రారంభించారు. ఏనుగు ముత్యంరెడ్డి, సత్యపాల్ రెడ్డి, రవి, కోర్వ నవీన్‌రెడ్డి, బొల్లోజి నర్సయ్య, సలీమ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీతోపాటు పలు గ్రామాల్లో సన్న బియ్యం ప్రారంభించారు. తహసీల్దార్ మోతీరాం మాట్లాడుతూ మండలంలో 11,440 రేషన్‌కార్డులు ఉన్నాయని.. అర్హులందరికీ బియ్యం అందేలా చూస్తామన్నారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, సుదర్శన్‌రెడ్డి, షఫీ, నాలం గంగాధర్, దత్తురాం పటేల్, భూమన్న, బాపురావు పటేల్, డీలర్ సాయారెడ్డి ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలో సన్న బియ్యం పంపిణీని నిర్మల్ ఏఎంసీ చైర్మన్ భీంరెడ్డి ప్రారంభించారు. తహసీల్దార్ జానకి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, ముత్యంరెడ్డి, నర్సారెడ్డి, బిట్లింగ్ నారాయణ, ప్రతాప్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

బాసర: మండలకేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మమ్మాయి రమేశ్, తహసీల్దార్ పవన్ ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

తానూరు: మండలంలోని భోసి గ్రామంలో సన్నబియ్యం పంపిణీని భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ మోహన్‌సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఉత్తం బాలేరావ్, నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలకేంద్రంలోని రేషన్ దుకాణం వద్ద సన్నబియ్యం పంపిణీని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి ప్రారంభించారు. అజీజ్, పతంగి కిషన్, దిగంబర్ యాదవ్, అనిష్ ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీ చౌకధరల దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిశోర్‌కుమార్ ప్రారంభించారు. తహసీల్దార్ సుజాత, దయానంద్, చిన్నం సత్యం, అంకం రాజేందర్, భూషణ్, రమేష్, సురేష్, రాజేందర్, శేషాద్రి, కిశోర్, లక్ష్మిపతిగౌడ్ తదితరులు ఉన్నారు.



మామడలో ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రావు



భైంసాలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్, పక్కన మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్



సోన్: న్యూబొప్పారంలో బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న తహసీల్దార్ మల్లేశ్‌రెడ్డి



తానూరు మండలం భోసిలో..



ఖానాపూర్‌లో పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు, పక్కన అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

దస్తురాబాద్: మండలంలోని బుట్టాపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. డిప్యూటీ తహసీల్దార్ యాదవరావ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, రమేశ్‌రావు, నరేశ్‌రెడ్డి, రంజిత్, ఆనంద్, డీలర్లు శ్రీనివాస్, గూడ శేఖర్, సత్తయ్య, రాజు, గంగాధర్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



స్థలం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామారావు

కుంటాల: అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. మండలంలోని ఓలా గ్రామానికి చెందిన వేల్పూర్ రాకేశ్, రంజిత్, రాజశేఖర్‌కు చెందిన వడ్రంగి పని చేసే షెడ్లు శనివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు నిప్పంటుకుని దహనమయ్యాయి. కాగా మంగళవారం ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ కమల్‌సింగ్, రమణారావు, వెంగళ్‌రావు, శంకర్‌గౌడ్, కట్ట రవి, సత్తయ్య, తాటి శివ తదితరులు ఉన్నారు.

పనులు సద్వినియోగం చేసుకోవాలి



పనులు ప్రారంభిస్తున్న కార్యదర్శి నారాయణ్

లోకేశ్వరం: ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని రాయపూర్‌కాండ్లీ పంచాయతీ కార్యదర్శి నారాయణ్ అన్నారు. మంగళవారం మండలంలోని రాయాపూర్ కాండ్లీలో ఉపాధి పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పనిప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఏ సాయన్న ఉన్నారు.

ముమ్మరంగా ఉపాధి పనులు



మల్లాపూర్‌లో హాజరు పరిశీలిస్తున్న ఎఫ్‌ఏ

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్, మునిపెల్లి, వడ్యాల్, రాచాపూర్, పొట్టపెల్లి, కనకాపూర్, నర్సాపూర్ గ్రామాల్లో జోరుగా ఉపాధి పనులు జరుగుతున్నాయి. ఈజీఎస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పని ప్రదేశాలను పరిశీలిస్తూ సౌకర్యాలు కల్పిస్తున్నారు. జాబ్ కార్డు కలిగినవారు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

కాలువ దుస్థితి మారేదెన్నడు?

- అధ్వానంగా గడ్డెన్నవాగు ప్రాజెక్టు ప్రధానకాలువ
- చివరి భూములకు అందని నీరు
- కానరాని నిర్వహణ
- రైతులకు తప్పని ఇబ్బందులు

భైంసారూరల్: భైంసా, లోకేశ్వరం మండలాల్లోని 14వేల ఎకరాలకు సాగునీరు అందించే గడ్డెన్నవాగు ప్రాజెక్టు ప్రధాన కాల్వ అధ్వాన్నంగా మారింది. నిర్వహణ కరువై సీసీ కెనాల్ కనిపించకుండా పోతుంది. కాలువలో పిచ్చిమొక్కలను తొలగించకపోవడంతో ఆయకట్టు చివరి భూములకు సాగు నీరు అందడం లేదు. భైంసా పట్టణ సమీపంలో ఉన్న గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు 41 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువ నిర్మించారు. రూ.12 కోట్లతో సీసీ పనులు పూర్తిచేశారు. సీసీ కెనాల్ నిర్మించినా నిర్వహణ లోపం కనిపిస్తుంది. ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ చూస్తే గుర్తు పట్టని విధంగా కనిపిస్తుంది.

మూడేళ్లుగా పట్టించుకోవడం లేదు..

సీసీ కెనాల్ మధ్య భాగంలో నీటి ప్రవాహానికి వచ్చే మట్టిలో తుంగ, పాలసముద్రం, పిచ్చిమొక్కలు, గడ్డిమొక్కలు పెరుగుతున్నాయి. ఏటా రెండు సీజన్లలో సాగునీటిని అందిస్తారు. కానీ మూడేళ్లుగా కాలువను శుభ్రం చేయకపోవడంతో నీరు ముందుకు సాగడం లేదు.

ఇబ్బంది పడుతున్న రైతులు..

ప్రధాన కాలువకు ఒకవైపున ఇన్స్‌పెక్షన్ రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డుకు అడ్డంగా ముళ్లకంపలు పెరిగాయి. నియోజకవర్గంలో పెద్ద ప్రాజెక్టుగా చెప్పుకునే గడ్డెన్న వాగు కాలువలపై దృష్టిపెట్టాలని రైతులు కోరుతున్నారు.

పనులు చేపట్టాలి..

మరో 20 రోజుల్లో యాసంగి పంటలు చేతికొస్తాయి. ఈ సమయంలో గడ్డెన్నవాగు ప్రాజెక్టు ప్రధాన కాలువ నిర్వహణపై దృష్టి సారించాలి. వర్షాకాలం ప్రారంభానికి ముందే పిచ్చిమొక్కలు తొలగించి కొట్టుకువచ్చిన మట్టిని కాలువల నుంచి బయటకు తీయాలి. లేదంటే వర్షాకాలంలో ఎప్పటిలాగే రైతులకు ఇబ్బందులు తప్పవు.



భైంసా మండలం వాలేగాంలో కాలువలో పెరిగిన తుంగ



పిచ్చిమొక్కలతో కాల్వ



లోకేశ్వరం మండలం రాజురాలో ఎండిన పొలం

కాలువ శుభ్రం చేయాలి



పిచ్చిమొక్కలతో నిండిన గడ్డెన్న వాగు ప్రాజెక్టు ప్రధాన కాల్వను శుభ్రం చేయాలి. ఏటా అధికారులకు విన్నవిస్తున్నా.. పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్వహణపై దృష్టి సారించాలి. అధికారులు సమస్య పరిష్కరించాలి.

– శంకర్, రైతు, వాలేగాం

ఇబ్బందుల్లేకుండా చూస్తాం

గడ్డెన్నవాగు ప్రాజెక్టు కింద 14వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ప్రాజెక్టును నమ్ముకొని పంటలు పండిస్తున్న ఆయకట్టు రైతులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. ప్రధాన కాలువలో పెరుగుతున్న పిచ్చిమొక్కలను తొలగిచి చివరి ఆయకట్టుకు నీరందించేలా అన్ని చర్యలు తీసుకుంటాం.

– అనిల్, నీటిపారుదలశాఖ డీఈ, భైంసా

ఉత్సవాలు విజయవంతం చేయాలి

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న హనుమాన్ మందిరంలో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 50 కిలోల సిరా ప్రసాదం అందించేందుకు దాతగా జనని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తోట సుమిత్ ముందుకొచ్చారని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం తోట సుమిత్‌ను కలిసి శ్రీరామనవమి ఆహ్వాన పత్రిక అందించారు. కల్యాణం రోజు కూరగాయల దాతగా మాజీ ఎంపీటీసీ లావుడ్య ఝాన్సీలాలునాయక్ ముందుకొచ్చినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొండాల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి లింగేశ్వర్, పలువురు సభ్యులు భీమేశ్వర్, రాము, రాకేశ్, రవిచరణ్, తదితరులు ఉన్నారు.

వైభవంగా కుంకుమార్చన



కుంకుమార్చనలో మహిళలు

భైంసారూరల్: మండలంలోని కామోల్ గ్రామ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రామంలోని రామాలయంలో జరిపిన పూజల్లో గ్రామ మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. హరిమౌన స్వామి ప్రవచనాలు చేశారు. ప్రశాంతంగా ఉండేందుకు ఆధ్యాత్మిక బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ఏటా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా పలు చోట్ల బాల్యం బడికి దూరమవుతోంది. ఖానాపూర్ మండలం తార్లపాడు శివారులో ఓ బాలుడు బడికి వెళ్లకుండా గొర్రెలు కాస్తున్న దృశ్యమిది. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

3న రక్తదానం

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామంలో కుర్ర లచ్చవ్వ ఫౌండేషన్ అధ్వర్యంలో ఈనెల3న రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కుర్ర దజ్జుయాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రక్తదానం చేసేవారు 94922 69039 నంబర్‌లో సంప్రదించాలని కోరారు